
ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
శనివారం 23 నవంబరు 2024
www.prajaaswaramdaily.com
2 pm




# జార్ఖండ్‌లో కాంగ్రెస్ హవా


## పరిశీలకుడిగా పనిచేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి

## మరోసారి ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణం చేసే అవకాశం

జార్ఖండ్లో మొత్తం 81 సీట్లు ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 41. బీజేపీ 29 సీట్లలో అధిక్యంతో ఉండగా, కాంగ్రెస్ 51 చోట్ల ముందంజలో ఉంది. ఇతరులు 1 చోట గెలిచే అవకాశం ఉంది. ఒకరకంగా ఇండియా, ఎన్డీయే కూటమి మధ్య హోరాహోరి పోరు నడుస్తోంది. జార్ఖండ్ లో ఇండియా కూటమి గెలుపు అవకాశాలు పూర్తిగా ఉండటంతో కాంగ్రెస్ కీలక సమావేశం ఏర్పాటుచేసింది.

మరోసారి ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. జార్ఖండ్ కాంగ్రెస్ ఇన్చార్జి గులాం అహ్మద్ నేతృత్వంలో సమావేశం జరగబోతోంది. దీనికి తెలంగాణ డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. జార్ఖండ్ కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకుడిగా ఆయన పనిచేశారు.

| | 2024 | 2019 |
|---|---|---|
| I.N.D.I.A | 51 | 48 |
| NDA | 29 | 27 |
| OTH | 1 | 6 |



# మహారాష్ట్ర ఎన్డీయే కూటమిదే

## సంబురాల్లో మహాయుతి

### శరద్ పవార్, ఉద్ధవ్ వర్గానికి గట్టి షాక్


ముంబై : మహారాష్ట్రలో మరోసారి ఎన్డీయే కూటమి విజయం దిశగా సాగుతోంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన మెజారిటీ సాధించింది. దీంతో సంబురాల్లో మహాయుతి కూటమి శ్రేణులు మునిగిపోయారు. మహావికాస్ అఘాడీ కూటమి ఓటమి చవిచూసింది. కేవలం 54 సీట్లకే పరిమితమైంది. శరద్ పవార్, ఉద్ధవ్ వర్గానికి గట్టి షాక్‌ను మరాఠీలు ఇచ్చారు.

| 2024 | |
|---|---|
| NDA | 225 |
| MVA | 54 |
| OTH | 9 |

| 2019 | |
|---|---|
| NDA | 187 |
| MVA | 72 |
| OTH | 29 |

### మహాసీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్?

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి 288 అసెంబ్లీ స్థానాల్లో 200కు పైగా సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఈ తరుణంలో మహారాష్ట తదుపరి సీఎం ఎవరన్న చర్చ మొదలైంది. బీజేపీ నేత దేవేంద్ర ఫడ్న వీస్ కే సీఎం పదవి దక్కే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి.



### ప్రజానిర్ణయం కాదు : శివసేన నేత సంజయ్ రౌత్

ముంబై : మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో మహాయుతి ఆధిక్యంలో మెజార్టీ మార్కు దాటేసింది. బీజేపీ నేతృత్వంలోని కూటమి 200లకు పైగా స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఈ ఫలితాల సరళిపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తంచేశారు. ఇది ప్రజా నిర్ణయం కాదని, అవకతవకలు జరిగాయని ఆరోపించారు.

## మహారాష్ట్ర ఫలితాలతో తెలంగాణ

# కాంగ్రెస్‌లో లుకలుకలు

### ఆ పార్టీ నేతలే ప్రభుత్వాన్ని కూల్చుకుంటారు?

### తెలంగాణలో తిరగలేని పరిస్థితి ఎమ్మెల్యేలు, మంత్రులది

### కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్ : రైతు భరోసా ఎప్పుడిస్తారు. రైతు కూలీలకు రూ. 12500 ఎప్పుడిస్తారు.500 రూపాయల బోనస్ ఎప్పుడు అకౌంట్లో వేస్తారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వాన్ని నిలదీశారు. కొనుగోలు విషయంలో మోసం చేసినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నామని అన్నారు.. ఏదీ అని ప్రశ్నించారు. ఇచ్చింది 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ అయితే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని అంటున్నారని దుయ్యబట్టారు. ఇక్కడి పైసాలు తీసుకెళ్లి మహారాష్ట్రలో ప్రకటనలు ఇచ్చారని, తెలంగాణలో హామీలు నెరవేర్చమంటే పైసలు లేవంటారు అని విమర్శించారు. ఆసరా పింఛన్లులకు , ఉద్యోగస్తుల డీఏలకు పైసల్లేవు అంటున్నారని చెప్పారు. ప్రకటనలు అన్ని తప్పుడు ప్రచారాలేనన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తారా? చేయరా? చేయకుంటే ప్రజల తిరుగుబాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండాలన్నారు. మహారాష్ట్రలో విజయంపై ఈవీఎం టెంపరింగ్ ఆరోపణల నేపథ్యంలో .. తెలంగాణలో, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కదా అన్నారు. బీజేపీపై వారు చేసేది అసత్య ఆరోపణలు అని అన్నారు. యుద్ధం ప్రారంభించబోతున్నాం అని బండి అన్నారు. తప్పకుండా తెలంగాణ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు కూల్చే అవకాశం ఇవ్వరు వాళ్లలో వారే చూసుకుంటారన్నారు. మహారాష్ట్ర ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు పక్కాగా మొదలవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్రంలో తిరగలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు.

### కులగణన అంతా పెద్ద స్కాం

తెలంగాణలో ప్రజలు ప్రశ్నించేస్థాయికి వచ్చారని బండి సంజయ్ అన్నారు. అధినాయకత్వం మీద ఒత్తిడి తీసుకు వస్తారన్నారు. ప్రభుత్వం కూలాలని మేం అనుకోవడం లేదన్నారు. ప్రజల చేత ఎన్నుకున్న ప్రభుత్వం, వారి నిర్ణయం ప్రకారం ఐదేళ్ల పాలించాలని కోరుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్యేలకు సమస్యలున్నాయన్నారు. ఎమ్మెల్యే నిధులు రావడం లేదన్నారు. ఎక్కడికి పోయిన ప్రజలు ఆరు గ్యారంటీల మీద నిలదీస్తున్నారన్నారు. కులగణన విషయంలో ప్రజలకు విశ్వాసం లేదన్నారు. ఫాం చూడండి పెన్సిల్ తో నింపుతారని అన్నారు. యజమాని మాత్రం పెన్నుతో సంతకం పెట్టాలంటున్నారు. ఇక అన్ని తారుమారు చేస్తారన్నారు. కులగణన అంతా పెద్ద స్కాం అని అన్నారు. వారి కులాలకు అనుకూలంగా కులగణనలో మార్చుకునే అవకాశం ఉందన్నారు.

# 'ప్రియాంక' రికార్డు సృష్టించడం ఖాయం

### : సీఎం రేవంత్



హైదరాబాద్: వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి రికార్డు స్థాయి విజయం సాధించడం ఖయమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘనవిజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపులో ప్రియాంక గాంధీ ఆధిక్యం ప్రస్తుతం 3.12 లక్షలకు పైగా అధిక్యం దక్కింది. బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ తొలి నుంచే వెనుకంజలో ఉన్నారు. తొలుత వయనాడ్ నుంచి గెలిచిన రాహుల్ గాంధీ అక్కడి నుంచి తప్పుకోవడంతో ఉపఎన్నిక అనివార్యమైంది.

# నిజమైన కేకే ఎగ్జిట్ పోల్స్

### మహారాష్ట్రలో 225 సీట్లతో ఎన్డీయే కూటమి వస్తుంది అంచనా

హైదరాబాద్ : మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కేకే సర్వే వెల్లడించిన అంచనాలు నిజమయ్యాయి. ఎన్డీయే కూటమి 225 స్థానాల్లో గెలుస్తుందంటూ ఎగ్జిట్ పోల్స్ వెలువరించింది. శనివారం వెలువడుతున్న ఫలితాలు ఈ సర్వే అంచనాలకు అనుగుణంగానే ఉన్నాయి. ఈ సర్వే చేసిన వ్యక్తి మన తెలుగు వాడే కావడం గర్వకారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.